# Visit of External Affairs Minister to the Philippines (February 13-15, 2022)

February 15, 2022

## విదేశీ వ్యవహారాల మంత్రి ఫిలిప్పీన్స్ పర్యటన (ఫిబ్రవరి 13-15, 2022)

ఫిబ్రవరి 15, 2022

1. విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్, 2022 ఫిబ్రవరి 13-15 తేదీల్లో ఫిలిప్పీన్స్‌లో పర్యటించారు. విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం)గా ఆయనకు ఇది మొట్టమొదటి ఫిలిప్పీన్స్ పర్యటన.

2. ఈఏఎం తన సహచర ఫిలిప్పీన్స్ విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ టియోడోరో ఎల్. లాక్సిన్ జూనియర్‌తో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు. 2020 నవంబర్‌లో ద్వైపాక్షిక సహకారంపై జాయింట్ కమిషన్ సమావేశానికి వారు వర్చువల్ విధానంలో సహ-సారథ్యం వహించినప్పటి నుండి ద్వైపాక్షిక సబంధాల్లో నెలకొన్న పరిణామాలను ఇరువురు మంత్రులు సమీక్షించారు. ఇరు దేశాల మధ్య విస్తృత స్థాయి సమావేశాలకు సంబంధించి భవిష్యత్తు పథాన్ని కూడా వారు చర్చించారు. పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై ఇరువురు మంత్రులు విస్తృత స్థాయిలో అభిప్రాయాలను కూడా పంచుకున్నారు.

3. ఇరు దేశాల నాయకత్వం యొక్క విజన్‌కు అనుగుణంగా పరస్పర ప్రయోజనకర సహకారాన్ని విస్తృతం చేసుకోవడానికి అలాగే ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా కొత్త రంగాలకు విస్తరించడానికి దోహదం చేసిన ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవలి ధోరణులను మంత్రులు స్వాగతించారు. ఉగ్రవాద నిరోధం మరియు రక్షణ ఇంకా సముద్ర భద్రత, రక్షణ సామర్థ్యాలను కవర్ చేయడంతో పాటు సైనిక శిక్షణ మరియు సామర్థ్య నిర్మాణంలో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకునే దిశగా మరింతగా కృషి చేసేందుకు వారు అంగీకరించారు.

4. వేగంగా వృద్ధి చెందుతున్న మార్కెట్ ఆర్థిక వ్యవస్థలుగా ఇరు దేశాల మధ్య అనుబంధాలు, అలాగే సరఫరా వ్యవస్థలను వైవిధ్యీకరించడంలో ఉమ్మడి ఆసక్తుల నేపథ్యంలో, ఆర్థిక సహకారాన్ని అదేవిధంగా వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం మరియు ఔషధాలు, పర్యాటకం, ఐసీటీ, ఇంకా సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి విస్తృత రంగాల్లో వాణిజ్యం మరియు పెట్టుబడులను మరింత విస్తరించుకోవడానికి కృషి చేయాలని వారు అంగీకరించారు. ఫిన్‌టెక్, బ్లూ ఎకానమీ, పునరుత్పాదక ఇంధనం, అంతరిక్షం, సైబర్ భద్రత మరియు సాంప్రదాయ ఔషధాల వంటి వర్ధమాన రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడానికి ఇటీవల చేపట్టిన చర్యల పట్ల మంత్రులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

5. ఇరు దేశాల మధ్య వ్యాపారాన్ని విస్తరించడానికి, పర్యాటకం అలాగే విద్యార్థుల మార్పిడికి, భారత్ మరియు ఫిలిప్పీన్స్ మధ్య వీసా విధానాన్ని సరళీకృతం చేయాల్సిన అవసరం ఉందని ఇరు పక్షాలు అంగీకరించాయి. భారతీయ వైద్య విద్యార్థులు సాధ్యమైనంత త్వరగా మళ్లీ ఫిలిప్పీన్స్‌కు తిరిగి వచ్చేందుకు తగిన సదుపాయాలను కల్పించాల్సిందిగా ఈఏఎం ఫిలిప్పీన్స్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

6. బహుళపక్ష వేదికల్లో సన్నిహితంగా సమన్వయం చేసుకోవడానికి ఇరువురు మంత్రులు అంగీకరించారు అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఇరు ప్రజాస్వామ్య దేశాల యొక్క ఉమ్మడి అభివృద్ధి ఆకాంక్షలు మరియు ప్రాధాన్యతలకు దన్నుగా నిలిచే బహుముఖ భాగస్వామ్యానికి తమ బలమైన నిబద్ధతను వారు పునరుద్ఘాటించారు.

7. ఈ పర్యటన సందర్భంగా, తమతమ దేశాల్లోని రక్షణ, ఆర్థిక మరియు వ్యవసాయ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి సంబంధించిన విషయాలను చర్చించేందుకు, ఫిలిప్పీన్స్ రక్షణ మంత్రి గౌరవనీయ డెల్ఫిన్ లోరెఫెంజా, ఆర్థిక మంత్రి గౌరవనీయ కార్లోస్ డొమినెగ్వెజ్ మరియు వ్యవసాయ మంత్రి గౌరవనీయ డా. విలియం దార్‌తో కూడా సంభాషించారు.

8. మనీలాలోని వివిధ రంగాలకు చెందిన భారతీయ పౌరులతో కూడా ఈఏఎం సంభాషించారు. ఇరు దేశాల ప్రజల మధ్య స్నేహాన్ని అలాగే మిత్రత్వాన్ని ప్రోత్సహించడంలో వారి పాత్రను ఆయన కొనియాడారు అలాగే భారత్ మరియు ఫిలిప్పీన్స్ ప్రజల మధ్య వారధిగా ఉండటాన్ని కొనసాగించాల్సిందిగా వారిని కోరారు.

న్యూఢిల్లీ
ఫిబ్రవరి 15, 2022

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.